క్లుప్తంగా

గ్రామాల అభివృద్ధికి కృషి



బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మోటకొండూర్: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రం నుంచి చాడ గ్రామం వరకు రూ.2 కోట్లతో నిర్మించున్న బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్‌కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య, వైస్ చైర్మన్ మాదార్‌గౌడ్, వంగపల్లి మహేందర్, నెమ్మాని సుబ్రహ్మణ్యం, తండ రంగయ్య, అనంతుల నవీన్‌రెడ్డి, కొంతం మోహన్‌రెడ్డి, గంగపురం మల్లేష్, వంగాల మల్లేష్, భాస్కరుణి రఘునాథరాజు, చాడ శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

యాదవ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన

యాదగిరిగుట్ట: పట్టణంలో నిర్మించనున్న యాదవ సంఘం భవన నిర్మాణానికి సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి విగ్రహానికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, చింతల రవీందర్, వేణుగోపాల్ యాదవ్, దారబోయిన శ్రీనివాస్, శ్రీనివాస్, గొర్ల యశ్వంత్, ఏశం మనీష్, విజయ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మందుల సామేల్



సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే

అడ్డగూడూరు : ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం సీఎం రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. తుంగతుర్తి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెంషియల్ స్కూల్, ఇండస్ట్రియల్ పార్క్, జూనియర్ కాలేజీ ,చెక్‌డ్యామ్‌ల నిర్మాణం కోసం నిధులు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ధాన్యం కొనుగోలు చేయాలి

భువనగిరి : రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఇంచార్జి పట్నం శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ రాజ్ కాళభైరవ, పట్టణ అధ్యక్షుడు తాడూరి బాలశేఖర్ పాల్గొన్నారు.

పీఈటీ యాదయ్యకు టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డు

మోత్కూరు : హైదరాబాద్‌లోని శారద ఎడ్యుకేషనల్ సొసైటీ స్కైలైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసే టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డుకు మోత్కూరులోని సేక్రెడ్ హార్ట్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న యాదయ్య ఎంపికయ్యాడు. హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో అవార్డును అందుకు న్నారు. అవార్డు అందుకున్న యాదయ్య ను పాఠశాల ఫాదర్ ఎం.తానయ్య, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఝాన్సీ, ఉపాధ్యాయులు అభినందించారు.

బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు

చౌటుప్పల్ : బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ మన్మధకుమార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ సుర్వి నర్సింహ్మగౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు బడిగె కవిత, దొనకొండ కృష్ణ, దొనకొండ మంజుల, సుక్క సంగీత, సుజాత, మార్క్, బాలయ్య పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో రాణించాలి

బొమ్మలరామారం : ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో రాణించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రాగుల బల్‌రామ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గొడుగు చంద్రమౌళి,మామిళ్ల కృష్ణ, రవి శంకర్, రాములు,తాడెం ఆంజనేయులు, బాల్‌రాజ్, గణేష్, మహేష్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

రాజాపేట : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని శ్రీ సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు చింత లక్ష్మయ్య, నాయకులు కృష్ణమూర్తి, సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో సోమవారం శ్రీ సత్య సాయి బాబా జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుసునాల రామచంద్రం, రాజేశ్వర్, ప్రవీణ్, విజయ్, శ్రీనివాస్, బాలకిషన్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనేదెప్పుడో..?

- ముమ్మరంగా వరికోతలు
- చౌటుప్పల్, పోచంపల్లి మండలాల్లో ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు
- కేంద్రాలకు పోటెత్తుతున్న ధాన్యం
- వర్షాలతో రైతుల ఆందోళన



భూదాన్‌పోచంపల్లిలో ధాన్యం రాశులతో నిండిపోయిన కొనుగోలు కేంద్రం



చౌటుప్పల్ మార్కెట్ యార్డులో ఆరబోసిన ధాన్యం

భూదాన్‌పోచంపల్లి/చౌటుప్పల్ : అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి నానా కష్టాలు పడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ప్రతి గింజా కొంటామని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ఇటు ప్రభుత్వం, అటు అధికారులు ప్రకటనలు చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంది. చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి మండలాల్లో రెండు వారాల క్రితం నుంచే వరి కోతలు మొదలు కాగా.. అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకుని కొంత మంది రైతులు ముందుగానే కోతలు చేపట్టారు. అయితే రెండు మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు నేటికీ ప్రారంభం కాకపోవడంతో కొనుగోలు కేంద్రాలు ధాన్యపు రాశులతో నిండిపోయాయి. చౌటుప్పల్ మండలానికి చెందిన చాలా మంది రైతులు అన్ని విధాలుగా అనువుగా ఉన్న చౌటుప్పల్‌లోని వ్యవసాయ మార్కెట్‌కు తమ ధాన్యాన్ని తీసుకొస్తుండడంతో మార్కెట్‌యార్డు ధాన్యపు రాశులతో నిండిపోయింది.

మిల్లులు అలాట్ చేయకపోవడంతోనే..

చౌటుప్పల్ మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 14, ఐకేపీ ఆధ్వర్యంలో 04 ధాన్యం కొనుగోలు కేంద్రాలును, భూదాన్‌పోచంపల్లి మండలంలో పోచంపల్లి, జూలురు పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో 24, ఐకేపీ ఆధ్వర్యంలో 6 మొత్తం 30 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కానీ కొనుగోలు కేంద్రాలకు సంబంధించి రైస్ మిల్లులను అధికారులు ఇంకా అలాట్ చేయకపోవడంతో కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతోంది.

ఆందోళనలో అన్నదాత..

గత కొద్ది రోజులుగా వాతావరణం మబ్బుపట్టి ఉండడం.. అక్కడక్కడా జల్లులు పడుతుండంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం తడిసి, తమ రెక్కల కష్టం నీటిపాలవుతుందేమోనని భయపడుతున్నారు. రేయింబవళ్లు అక్కడే ఉంటూ.. వాతవరణం కొంచెం తేడాగా ఉన్నా వెంటనే ధాన్యంపై కవర్లు కప్పుతూ ధాన్యాన్ని వర్షం నుంచి కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఇటీవల కురిసిన వానకు ధాన్యం తడిసి మొలకెత్తింది. కొనుగోళ్ల ఆలస్యం అవుతుండటంతో చాలా మంది రైతులు ఇప్పటికే ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యాన్ని అముకుని నష్టపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

పదహారు రోజులైంది



“ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి పదహారు రోజులైంది. ప్రతి రోజు వచ్చి వడ్లను ఎండబెట్టి, తూర్పార పట్టి పోతున్నాం. ఇప్పటికీ కొనుగోళ్లు ప్రారంభించలేదు. వర్షాలతో ధాన్యం ఆగమైతదని భయంగా ఉంది. వెంటనే ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని కోరుతున్నాం.

– మారయ్య, రేవనపల్లి, భూదాన్‌పోచంపల్లి

ఇబ్బంది పడుతున్నాం



“ధాన్యం తీసుకొచ్చి 20 రోజులైంది. 53వ సీరియల్ నంబర్ ఇచ్చారు. దసరా పండుగ తరువాత కాంటా చేస్తామన్నారు. దసరా పోయింది. దీపావళి పండుగ కూడా వస్తుంది. ధాన్యం కొనుగోళ్ల ఆలస్యం అవుతుండంతో ధాన్యం ఆరబోసుకోవడానికి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నాం.

– గుణంగారి అర్చన, భూదాన్‌పోచంపల్లి

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి



“వారం రోజుల క్రితం ధాన్యం తీసుకువచ్చాం. ప్రతి రోజు వచ్చి ధాన్యం ఆరబోసుకుంటున్నాం. కాంటాలు కొనుగోలు కేంద్రం ప్రారంభం కోసం ఎదురు చూస్తున్నాం. వాతావరణంలో మార్పులతో భయంగా ఉంది. వెంటనే కొనుగోళ్లను ప్రారంభించి సీరియల్ ప్రకారంగా రైతుల ధాన్యాన్ని తూకం వేయాలి. ఆలస్యం చేస్తే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది.

– పానుగోతు రవి, ఎనగండితండా, చౌటుప్పల్

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును అడ్డుకుంటాం

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



సిమెంట్ పరిశ్రమ గేటు ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకుల

రామన్నపేట : మండలంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను నిరసిస్తూ సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పరిశ్రమ గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిమెంట్ కంపెనీ ఏర్పాటుతో పదికిపైగా గ్రామాల ప్రజలు తీవ్రంగా నష్టపోయి, రోగాల బారిన పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారపార్టీ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మండలంలో సిమెంట్ కంపెనీ ఏర్పాటును రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు పోచబోయిన మల్లేశం, నీల దయాకర్, కమ్మంపాటి శ్రీనివాస్, సాల్వేరు అశోక్, వేమవరపు సుధీర్ బాబు, దోమల సతీష్, గొరిగె నర్సింహ, పున్న వెంకటేశం, ఎండీ ఆమేర్, కోళ్ల స్వామి, మెట్టు మహేందర్‌రెడ్డి, రేఖ యాదయ్య, జాడ సంతోష్, మిర్యాల మల్లేశం, బద్దుల రమేష్, ఎస్‌కే చాంద్, కూనూరు ముత్తయ్య, బత్తుల వెంకన్న బండ శ్రీనివాస్‌రెడ్డి, బుర్ర శ్రీశైలం పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమకు అనుమతి ఇవ్వొద్దని నిరసనలు

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని కోరుతూ పలువురు వర్తక వ్యాపారులు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రజాపోరాట సమితి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. జాయిన్‌గా స్పెల్ చర్చీ కమిటీ సభ్యులు కంపనీగేటు వద్ద ధర్నా నిర్వహించారు. సిరిపురం గ్రామంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో పర్యావరణ పరిరక్షణవేదిక కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కోకన్వీనర్ ఎండీ రెహాన్, మేక అశోక్‌రెడ్డి, ఊట్కూరి నర్సింహ, పీఆర్‌పీఎస్ నాయకులు నూనె వెంకటస్వామి, ఎంఎ వాహిద్, పెండెం భాస్కర్, బీరప్ప, రమేష్, రమేష్, కల్లూరి నాగేష్, శీల నాగభూషణం, ఎండీ ఖరీం, కిషన్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

రాజాపేట : మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం పీఆర్‌టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నూతనంగా చేరిన ఉపాధ్యాయులను కలిసి పీఆర్‌టీయు చేస్తున్న సేవలను వివరించి సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కుండ్ల మరేందర్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పరమేష్, శశికుమార్, సంపతి సుబ్బరాజు, గౌటె బాలరాజు, నాయకులు కోటి మధు గౌస్ పాషా పాల్గొన్నారు.

గ్రామ సభల్లోనే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలి

మోత్కూరు : గ్రామ సభలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులనే నియవిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో సోంమల్లు, అనిల్‌కుమార్, దబ్బెటి శైలజ, మల్లం అనిత, పిచ్చయ్య, మల్లయ్య ఉన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి



యాదగిరిగుట్ట: పోలీస్ అమరవీరుల సంస్మరణ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట: శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమర వీరుల త్యాగాలు మరువలేనివని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపల్ పాత భవనంలో సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం పట్టణానికి చెందిన గుండ్లపల్లి శ్రీరాంగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రమేష్, పట్టణ సీఐ రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కౌన్సిలర్లు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి క్రైమ్ : పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. జీనియస్ పాఠశాల, సాయి ప్రశాంతి హైస్కూల్ విద్యార్థులకు పోలీసుల పనితీరు, సైబర్ నేరాలు, షీ టీం, డయల్ 100పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ సురేష్ కుమార్, ఎస్సై కుమారస్వామి, మల్లయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సోమవారం పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఘటనలో మృతి చెందిన పోలీసు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌ఓ సాల్మన్‌రాజు ఏఎస్ఐ సైదులు, సిబ్బంది రామచంద్రయ్య, బి. నరేందర్, సీహెచ్ శివచారి, గాయత్రి, ప్రేమలత, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సేక్రెడ్ హార్ట్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుకున్న 1998–99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సదర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ తానయ్య, మాజీ ఫాదర్ బాలశౌరి, ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, సుశీల, రవీందర్, అలెగ్జాండర్, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు మురళీకృష్ణ, శ్రీహరి, నరేష్, పద్మారెడ్డి, ఎల్లారెడ్డి, శ్వేత, అపర్ణ, సునీత, మమత పాల్గొన్నారు.

ధర్మ యుద్ధ సదస్సును విజయవంతం చేయాలి

యాదగిరిగుట్ట: నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించనున్న మాదిగల ధర్మ యుద్ధ జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఎమ్ఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి, జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు మంద శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్ఎస్పీ జిల్లా నాయకుడు బూడిద జానీ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్ఎస్పీ జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్, గోపాల్ దాస్ యాదగిరి, ఎమ్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొల్లూరు హరీష్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు ఆకారపు లక్ష్మీనారాయణ, నాయకులు వంకరి శ్రీకాంత్, బొల్లారం రవి పాల్గొన్నారు.

‘కూరెళ్లకు’ సన్మానం



సన్మానిస్తున్న ఏపీ హైకోర్టు జడ్జీ జస్టిస్ కృష్ణమోహన్

రామన్నపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లాలో ఆదివారం రాత్రి సీపీ బ్రౌన్ గ్రంథాలయం, భాషా పరిశోధక మండలి ఆధ్వర్యంలో బ్రౌన్‌శాస్త్రి శతజయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను ఏపీ హైకోర్టు జడ్జీ జస్టిస్ బి. కృష్ణ మోహన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ సన్మానించారు.

బీజేపీని బలోపేతం చేయాలి

చౌటుప్పల్ : బీజేపీని బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కడారి అయిలయ్య, నర్సింహ, దామోదర్‌రెడ్డి, ప్రవీణ్, బాతరాజు లింగస్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని రద్దు చేయొద్దు

మోత్కూరు : మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని రద్దు చేయొద్దని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. మోత్కూరును రెవెన్యూ డివిజన్‌గా మార్చాలని ప్రభుత్వం నుండి డిమాండ్ వస్తున్న తరుణంలో ఇక్కడ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని రద్దు చేస్తామనడం తగదన్నారు. వారి వెంట మండల అధ్యక్షుడు కోమటి అనిల్, నాయకులు జంపాల సాయి, వెంకన్న, దండ సత్యం ఉన్నారు.

క్రిస్టియన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడిగా సైమన్

మోత్కూరు : తెలంగాణ క్రిస్టియన్ రైట్స్ ఆర్గనైజేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన పాస్టర్ కాపర్తి సైమన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కె.బాబును నియమిస్తూ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పీటర్ సోమవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా క్రిస్టియన్ రైట్స్ అధ్యక్షుడు కేలోతు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దయాకర్, నియోజకవర్గ అధ్యక్షులు ప్రేమ్‌సాగర్, ప్రధాన కార్యదర్శి ప్రభుకుమార్, పాస్టర్ డేవిడ్‌అబ్రహాం, భాస్కర్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే



బీబీనగర్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నరావులపల్లి, భట్టుగూడెం, బ్రహ్మణపల్లి, అన్నంపట్ల, పెద్ద పలుగు తండాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా అధికారుల సమన్వయ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయశాఖ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, ఏఓ పద్మ, వెలుగు ఏపీఎం శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోళి పింగళ్‌రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, కాసుల ఆంజనేయులుగౌడ్, గోళి నరేందర్ రెడ్డి , సురకంటి సత్తిరెడ్డి, బాలకృష్ణగౌడ్, అచ్చయ్యగౌడ్ పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

రైతులు మద్దతు ధర పొందాలి

వలిగొండ : రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ , పహిల్వాన్ పురం, ఏదుళ్లగూడెం , ప్రొద్దటూరు, వెల్వర్తి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వాకిటి అనంత రెడ్డి, భీమా భూక్యా నాయక్, బడుగు సత్యనారాయణ, సురకంటి వెంకట్ రెడ్డి,పాశం సత్తిరెడ్డి, గరిసె రవి, బద్దం సంజీవ రెడ్డి, పలుసం సతీష్, చిలుగురి సత్తి రెడ్డి, కంకల కిష్టయ్య, కొమురెల్లి సంజీవ రెడ్డి, ఏపీఎం ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

రామన్నపేట : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి అన్నారు. సోమవారం జనంపల్లి, కక్కిరేణి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ అధ్యక్షుడు సి రిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ సీఈఓ జంగారెడ్డి, ఎపీఎం రాంప్రసాద్ మాజీ సర్పంచ్ పిట్ట క్రిష్టారెడ్డి,న ర నర్సింహ, సంగిశెట్టి సుదర్శన్, బాలమల్లయ్య, మాజీ చైర్మన్ ఎం.సోమేశ్వర్‌రావు, డైరెక్టర్లు పిట్ట రాంరెడ్డి, నక్క యాదయ్య చలమల్ల లింగారెడ్డి, నరేందర్‌రెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఆలేరురూరల్ : మండలంలోని మంతపురి, కొల్లూరు, శారాజీపేట, పటేల్‌గూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం పీఏసీఎస్ చైర్మన్ మొగులుగాని మల్లేశం ప్రారంభించారు. ఆయా కారక్రమాల్లో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చంద్రకళ, డైరక్టర్ కూళ్ల సిద్దులు, సీఈఓ వెంకట్‌రెడ్డి, పేరపు రాములు, వట్టిపల్లి శ్రీనివాస్, సతీష్‌రెడ్డి, స్వామి, రాములు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలి



యాదగిరిగుట్ట రూరల్ : శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కృష్ణయ్య

యాదగిరిగుట్ట రూరల్: ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని మిషన్ భగీరథ ఎస్ఈ వై. కృష్ణయ్య అన్నారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రామ మంచినీటి సహాయకులకు ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు గ్రామాల్లో పైప్‌లైన్‌ల నిర్వాహణ, నీటి నాణ్యత, క్లోరినేషన్ ప్రక్రియ అంశాలపై అవగాహన కల్పించారు. నీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఏ. సబిత, డీఈ పద్మావతి, ఏఈ ప్రజ్ఞ, ఎంపీవో సలీమ్, గ్రిడ్ ఏఈ గణేష్ పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ నీటి సహాయకులకు చేతిపంపుల రిపేరు, పైపులైను లీకేజీ సరిచేయుట, మోటార్ రిపేరు, నీటి నాణ్యత, క్లోరినేషన్ అంశాలపై శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ డీఈ అరుణకుమారి, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ కిషన్, మిషన్ భగీరథ ఏఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పి.కరుణాకర్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయంలో గ్రామ సహాయకులకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడారు. నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. మోటర్, లీకేజీల మరమ్మతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాజన్న, ఆలేరు ఏఈఈ సుప్రియ, మహేష్, ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్ పాల్గొన్నారు.

‘రీజినల్’ అలైన్‌మెంట్ మార్చాలి



ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలుపుతున్న భూ నిర్వాసితులు, సీపీఎం నాయకులు

వలిగొండ : రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని భూ నిర్వాసితుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల అభిప్రాయ సేకరణకు హాజరైన ఆర్డీఓ శేఖర్ రెడ్డిని అడ్డుకుని నిరసన తెలిపారు. సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, భూ నిర్వాసితుల సంఘం నాయకులు దబ్బటి రాములు, నాగేల్లి దశరథ, ఆంజనేయులు, మెట్టు రవీందర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, లక్ష్మ మ్మ, బాలమణి ,జక్కుల మత్స్యగిరి, సోలిపురం మల్లారెడ్డి, బోగులు సుదర్శన్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.45లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులకు సోమవారం ఎంపీడీవోఓ నర్సింహరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ జానయ్య, పంచాయతీ కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్, బాలకృష్ణ, ఉప్పల లింగస్వామి, గుత్త ప్రేంచందర్‌రెడ్డి, భిక్షపతినాయక్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని శేరిగూడెం గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యాక్షుడు కరెంటోత్ ప్రజ్ఞనాయక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజేందర్‌రాథోడ్, సత్యనారాయణ, క్రాంతి, శంకరయ్య, బాలకృష్ణ, మహేష్, శంకరయ్య, అంజయ్య పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌ఓ సాల్మన్‌రాజుకు సన్మానం

ఆత్మకూరు(ఎం): మండకేంద్రంలోని శ్రీలక్ష్మీనర్సింహ ఆటో యూనియన్ నాయకులు సోమవారం ఎస్‌హెచ్‌ఓ సాల్మన్‌రాజును కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు కార్యక్రమంలో కదిరె దశరథ, శిగ మల్లేశం, పైళ్ల మల్లయ్య పావిరాల మల్లేశం పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ప్రసాదం విష్ణు, మంచాల మధు, అనిల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సీపీఎం పోరాటంతోనే నిధులు మంజూరు

మోత్కూరు : సీపీఎం పోరాటాల ఫలితంగానే బునాదిగాని కాల్వకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి అన్నారు. సోమవారం మోత్కూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు పసునూరు చంద్రారెడ్డి, దడిపల్లి ప్రభాకర్, పానుగుల్ల రమేష్, కురుమేటి యాదయ్య, మెతుకు అంజయ్య పాల్గొన్నారు.

మత్స్యకార్మిక సంఘం జెండా ఆవిష్కరణ

గుండాల : మండల కేంద్రంలో మత్స్య కార్మికుల సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ, గుండాల సొసైటీ అధ్యక్షుడు బాలకిషన్, రాజు, నల్ల యాదయ్య, శ్రీనివాస్, నల్ల శ్రీను, మైస సత్తయ్య, నరేష్, రాములు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు

భూదాన్‌పోచంపల్లి : యువత మాదకద్రవ్యాలకు బానిస కావొద్దని ఎస్ఐ భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది వెంకటేశం, శ్రీనివాస్, రాజశేఖర్, శేఖర్, జగన్, వెంకటేశ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం

భువనగిరిటౌన్ : విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఈర్ల రాహుల్, భవాని శంకర్, సతీష్, చింటు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి రూరల్ : పచ్చర్లబోడు తండాకు కాంగ్రెస్ నాయకడు శివ నాయక్ ఇ టీవల మృతి చెందాడు. సోమవారం బాధిత కు టుంబాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించి రూ.35వేల ఆర్థికసాయం అందజేశారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేటలో అనారోగ్యంతో మృతి చెందిన సూదగాని రాములమ్మ కుటుంబాన్ని సోమవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరదీప్‌రెడ్డి సహకారంతో కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు.

ఆలేరు రూరల్ : పట్టణ కేంద్రంలోని సిల్క్ నగర్ కాలనీకి చెందిన దాసరి ఏసుమని ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం మృతురాలి కుటుంబాన్ని కౌన్సిలర్ సంగు భూపతి పరామర్శించారు. రూ. 10 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగడి ఆంజనేయులు, కిష్టయ్య, శ్రీకాంత్, శ్యామ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల గ్రామానికి చెందిన పీఏసీఎస్ సభ్యుడు కొరుకొప్పుల సత్తయ్య మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి సోమవారం పీఏసీఎస్ తరఫున చైర్మన్ జిల్లాల శేఖర రెడ్డి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ పుట్ట నిర్మల, మాజీ సర్పంచ్ ఉప్పలయ్య, సీఈఓ యాస కిరణ్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని దాచారం–1 అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీరాజ్యం దహన సంస్కారాలకు సోమవారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి రూ.20 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మధురమ్మ, ఎం.డి.షమీమ్‌బీ, యాకుపాషా, వాణిశ్రీ పాల్గొన్నారు.